

# అడల్ట్స్ ఓన్లీ!

# అరగని సబ్బు బిళ్ల

-చందు సోంబాబు

కాంపుకొచ్చి మూడు రోజులైంది. గెస్ట్‌హౌస్‌లో దిగాను.

వాచ్‌మాన్ సింహాచలం నాక్కావలసిన అవసరాలని దగ్గరుండి చూసుకుంటున్నాడు.

అతని భార్య మంగ. రెండు పూటలా భోజనం ఏర్పాట్లు చూస్తోంది. చికెన్ ఒక పూట, చేపల పులుసు మరో పూట, కంజు పిట్టల వేపుడు ...ఇలా పూటకో వెరైటీ చేస్తోంది.

ఆఫీసు పని చూసుకుని గెస్ట్‌హౌస్‌కి రాంగానే స్నానం చేసి నేను డ్రస్ చేసుకునేసరికి మందు ఏర్పాట్లు చేస్తాడు సింహాచలం. ఇలాంటి సరదాలు ఇలా కాంపులకొచ్చినప్పుడే సాగుతాయి నాలాంటి వాళ్లకి. ఇంటి దగ్గర మందు కొడితే దుర్గ తుపాను అవుతుంది.

సింహాచలం టీపాయ్ పైన ఫుల్ బాటిల్, సోడాలు, తినుబండారాలు పెట్టి వినయంగా నించున్నాడు.

సిగరెట్ వెలిగించి అతనికేసి చూశాను.

''బాబుగారూ!''

''ఏంటి చెప్పు సింహాచలం?'' అన్నాను.

విస్కీని గ్లాసులో పోసి సోడా ఓపెన్‌చేసి పోశాడు.

''మరేం లేదయ్యా, ఈరాత్రికి ఊరెళుతున్నాను. మళ్లీ పొద్దుగాల వచ్చేస్తాను'' అన్నాడు.

''ఏ ఊరు?''

''పామర్రు''

''నేను రేపు వెళ్లిపోతాను''చెప్పాను.

''మీరెళ్లే లోగా వచ్చేస్తాను''

''సరే!''

''మంగ భోజనం తెచ్చిపెడ్తది''

''సరే''

సింహాచలం పొట్లాం విప్పి చుడువా ప్లేటులో పోసి ''నే వెళ్తానయ్యా'' అన్నాడు.

''ఉదయం నువ్వు వచ్చే వరకూ నేను వుంటానో లేదో ఈ డబ్బు వుంచు'' పర్సులోంచి వంద కాయితాలు అయిదు తీసి అతనికిచ్చాను.

''చాలా!''అడిగాను.

''ఎక్కువయ్యా'' అన్నాడు.

భోజనం ఏర్పాట్లకి ఏరోజు డబ్బులు ఆరోజే ఇచ్చేశాను. ఇది కేవలం వాడు చేసిన సేవలకి మాత్రమే.

సింహాచలం వెళ్లిపోయాడు.

కిటికీలోంచి చల్లగాలి వీస్తోంది.

నాలుగు పెగ్గులు బిగించాను.

ఒళ్లు కాస్త గాలిలో తేలుతోంది.

మంగ కారియర్ తీసుకొచ్చింది.

''బాబుగారూ భోజనం'' అంది.

తలెత్తి చూశాను.

సిగరెట్ పొగని గుప్పున వదిలాను.


''సింహాచలం వెళ్లిపోయాడా?''

''ఎల్లాడయ్యా''

''పొద్దున వస్తానన్నాడు''

''అవునయ్యా''

మంగవేపు చూశాను.



ముప్పైపైన వుంటుంది. చామన చాయ, బొద్దుగా...సరైన ఎత్తు. జుత్తు చుట్ట చుట్టుకుంది. పెద్ద కళ్లు...ఆకర్షణగా వున్న మొహం... ఎత్తయిన గుండెలు...బిగుతుగా వున్న జాకెట్లో ఇమడలేకపోతున్నాయి. బొడ్డు కిందకి చీర...లోతైన బొడ్డు...కుచ్చెళ్లు దోపుకోడం చేత కాలి పిక్కలు బలంగా కనిపిస్తున్నాయి.

మంగని చూడగానే కోరిక కలగని మగాడు వుండడేమోననిపించింది.

నా చూపు తన మీదే వుండడంతో అడిగింది.

''ఏందయ్యా అలా చూస్తున్నారు?'' అంది.

నా చూపులకి మంగ బెదరలేదు. బిత్తర చూపులు చూడ్డం లేదు.

నా మనసులో భావాన్ని చదివినట్టుగా దాని పెదాలపైన నవ్వు...

ఆ నవ్వు చాలెంజ్ చేస్తున్నట్టుంది.

''నీకు పిల్లలా?'' అడిగాను.

''లేరు''

''ప్రయత్నం చెయ్యలేదా?''

''దేవుళ్లకి మొక్కుకున్నాను''

నాకు కేసు అర్థం అయింది.

''దేవుళ్లకి కాదు మొక్కుకోవాల్సింది. సింహాచలాన్ని నమ్ముకో'' అన్నాను.

''మా పెళ్లయి పదేళ్లయింది. ఆడికి నీరసం రోగం'' అంది మంగ. ఆ మాటలతో నాకు తెలీని ఉత్సాహం కలిగింది.

నేను మరో సిగరెట్ వెలిగించాను.

''నీకు మంచి సబ్బుబిళ్ల ఇస్తాను. స్నానం చేసిరా''అన్నాను.

''ఇప్పుడా?'' అంది కళ్ళు పెద్దవి చేసి చూస్తూ.

''వాతావరణం బాగుంది. వేసవి రాత్రులలో చక్కగా స్నానం చేసి పౌడరు రాసుకుని మంచి చీర కట్టుకోవాలి''

''నాలాంటి వాళ్లకి మంచి చీరలెక్కడ్నించి వస్తాయి బాబూ!''

''నేను తెచ్చిస్తాను''

''మీరా?'' ఆశగా అడిగింది.


''అవును. ఇదిగో సబ్బు బిళ్ల. స్నానం చేసిరా''

''అలాగే'' అంది సబ్బుబిళ్ల అందుకుంటూ.

''ఊహు..ఇక్కడే ఆ బాత్‌రూమ్‌లో చెయ్యి. సబ్బు బిళ్ల అరిగిపోవాలి. ఈలోగా నేను వెళ్లి నీకు చీర తీసుకొస్తాను''

మంగ కళ్లు మెరుస్తున్నాయి.

ఒక్కసారి దాని గుండెలకేసి చూశాను.




''బొట్టు''

''ఇప్పుడే వస్తాను'' అని పరుగెత్తుకెళ్లి రెండు నిమిషాల్లో బొట్టుపెట్టుకుని తిరిగొచ్చింది.

''ఓసారి అద్దంలో చూసుకో''

అది అద్దం దగ్గరకి నడిచింది.

వెనకగా వెళ్లి మంగ భుజాలపైన చేతుల్ని వేసి-

''ఇప్పుడెలా వున్నావో తెలుసా?'' అడిగాను.

అది తల అడ్డంగా వూపింది.

''సినిమా స్టార్‌లా వున్నావు''

''నిజంగానా?''

రెడీమేడ్ జాకెట్ తేవాలంటే సైజు తెలియాలి. ఇంచుమించు సైజులు నా మెదడులో రిజిస్టర్ చేసుకున్నాను.

మంగ బాత్‌రూమ్‌లోకి నడుస్తుంటే నేను బయటికి వచ్చాను. అది స్నానం చేస్తుంటే చూడాలన్న కోరిక లేకపోలేదు. సింహాచలం ఎలాగూ లేడు. ఈ రాత్రి మంగతో జాగారం చెయ్యడానికి కావాల్సినంత ఓపిక కావాలి. బజారుకెళ్లి పావుగంటలో కొత్త చీరా, జాకెట్టు కొనుక్కొచ్చాను. మల్లెపూల దండ కూడా.

నేను గెస్ట్ హౌస్‌కొచ్చేసరికి మంగ శుభ్రంగా స్నానం చేసింది.

చీరా, జాకెట్, పూలు అందించాను.

మంగ వాటిని సంబరంగా అందుకుంది.

చీర కట్టుకుని కొత్త జాకెట్ వేసుకుని తలలో పూలు పెట్టుకుని పక్కగదిలోంచి బయటికి వచ్చింది.

ఇప్పుడది ఓ వాచ్‌మాన్ పెళ్లాంలా లేదు.

''పౌడరు రాసుకో'' అన్నాను.

అద్దం ముందుకొచ్చి నించుంది. దాని చేతిలో డెనిమ్ పౌడరు వేశాను. అది మొహానికి రాసుకుంది. స్ప్రే తీసి దాని ఒంటిపైన దట్టించి వేశాను.

ఆ సువాసనకది పులకరించిపోయింది.

''ఒక్కటే లోటు'' అన్నాను.

''ఏమిటి?''

''ఒట్టు!''

మంగ నవ్వింది.

''సింహాచలం ఎప్పుడూ చెప్పలేదు, కనీసం నేను ఎలా వుంటానో కూడా చెప్పలేదు''

నాకు జాలి వేసింది.

''భోజనం చేస్తారా?''

''తర్వాత...ఇలా వచ్చి కూర్చో''

పక్కనే వున్న కుర్చీలో కూర్చుంది.

గ్లాసులో విస్కీపోసి సోడా వేసి అందించాను.

మంగ మొహమాటం లేకుండా తీసుకుని గడగడా తాగేసింది.

''అలవాటుందా?'' అడిగాను.

''ఎప్పుడైనా డబ్బులున్నప్పుడు తెస్తాడు సింహాచలం'' చెప్పింది.

నాలుగు పెగ్గులు వరసగా తాగేసింది మంగ.

ఒళ్లు తేలిపోతున్నట్టుగా సగం మూసిన కళ్లతో నాకేసి చూసింది.

''ఇంకోటి?'' అడిగాను.

''ఇవ్వు'' అంది.

మళ్లీ గ్లాసు అందించాను. అది తాగుతూనే మంగ కుర్చీలో వెనక్కి వాలిపోయింది. దాన్ని జాగ్రత్తగా తీసుకెళ్లి మంచంపైన పడుకోబెట్టాను.

అస్తవ్యస్తంగా పడుకున్న మంగ అందాలను పరీక్షగా చూశాను...

పిచ్చిగా వుంది.

తపన...

వెర్రిగా మంగ మొహంపైకి వంగి ముద్దు పెట్టుకున్నాను. తలలో పెట్టుకున్న మల్లెలని మత్తుగా ఆఘ్రాణించాను.

దాని ఒంటి పైనించి చీరని విప్పేశాను. జాకెట్ హుక్స్ తీసేసి మెల్లగా చేతులనించి లాగేశాను.

పూర్తి అందాలన్నీ నా కళ్ల ముందు విందు చేస్తున్నాయి. ఆత్రంగా దాని గుండెలపైన చేతులు వేశాను. స్పృహలేని స్థితిలో కూడా మంగ శరీరంలో ప్రకంపనలు...మంగ శరీరంతో ఆడుకోసాగాను.

కానీ...కానీ...

కానీ....!

........

అంత మత్తులోనూ నూతిలోంచి వచ్చినట్టుగా మంగ నోటి నుంచి ముద్దగా మాటలు వెలువడుతు

## A జోక్స్

### తీసేదా?

ఒక మిస్ వెంటపడ్డాడు ఒక మిస్టర్. ''మిస్ మీ స్లిప్పర్స్ బ్యూటిఫుల్'' అన్నాడు.

''ఏయ్ మిస్టర్! ఒళ్లెలా వుంది? స్లిప్పర్స్ తీసేదా?'' అని కసిరింది మిస్.

''ఆహా! అలాగే. మీ బ్లౌజ్ కూడా బ్యూటిఫుల్..'' అని ఆశగా చూశాడు మిస్టర్.

-చంద్రప్రకాష్ (చిట్టాపూర్)

### సైజు

గ్రామానికి కొత్తగా వచ్చిన ఆరోగ్య మహిళా కార్యకర్తని ఒక పెద్దాయన ''మీ దగ్గర బూర లుంటాయా?'' అని అడిగాడు. అందుకామె చిరుబుర్రులాడుతూ ''ఉన్నాయి గానీ మీ సైజుల్లేవు'' అని సమాధానమిచ్చిందా కార్యకర్త.

-జి.సూర్యనారాయణరావు (బందలాయిచెరువు)

### అడ్వాన్స్

''మీరు తల్లి కాబోతున్నారు''అంది డాక్టరమ్మ.

''నో అబద్ధం. నాకు మోసం జరిగింది నాకన్యాయం జరిగింది'' గట్టిగా అరుస్తూ గోలపెట్టింది రమణి.

''ఉన్న విషయమే చెప్పానమ్మా. ఇందులో అబద్ధం ఏముంది?''

''మిమ్మల్ని కాదు డాక్టర్! నా బాయ్‌ఫ్రెండ్ గురించి. తనకు బర్త్ కంట్రోల్ ఆపరేషన్ జరిగిందని చెప్పాడు. అందుకనే కాస్త అడ్వాన్సయ్యాను. నన్నిలా అబద్ధం చెప్పి మోసం చేస్తాడనుకోలేదు'' ఘొల్లుమంది రమణి.

-చందూవంశీ (నంద్యాల)

# స్నేహలత

★ కె.రామయ్య
చదువు: 10వ తరగతి, వయసు: 23సం.లు, హాబీలు: స్నేహం చేయడం, అడ్రసు: కె.రామయ్య, పోస్ట్‌బాక్స్‌నెం: 4194, కోడ్‌నెం: 13042, జాఫత్, కువైట్, ఎ.జి.

★ బి.రమేష్
చదువు: బి.కాం, వయసు: 24సం.లు, హాబీలు: సంగీతం, అడ్రసు: బి.రమేష్, నెం.752, యం.ఇ.ఎస్ రోడ్, ముత్యాలమ్మ గుడిదగ్గర, గోకుల పోస్ట్, బెంగుళూరు-560054.

★ రవికుమార్
చదువు: డిగ్రీ, వయసు: 19సం.లు, హాబీలు: కవితలు వ్రాయడం, అడ్రసు: రవికుమార్, 9810772-టి, 03/98, చెతక్ స్క్వాడ్రన్, ఏ.టి.ఐ, ఎ.ఎఫ్.బెల్గామ్, కర్ణాటక-591124.

★ ఎ.భానుప్రసాద్
చదువు: డి.ఎమ్ మెకానికల్, వయసు: 24సం.లు, హాబీలు: క్రికెట్ ఆడటం, అడ్రసు: ఎ.భానుప్రసాద్, కేరాఫ్ ఓల్టాస్ లిమిటెడ్, ఎసి అండ్ ఆర్‌బిజి, 277/4, స్క్వాల్ ఫాలియా, దద్రా-396191, డెన్నిరోడ్, గుజరాత్.

★ ఎ.మురళీమోహన్
చదువు: బిఎమ్ఎస్, వయసు: 27సం.లు, హాబీలు: పుస్తకాలు చదవడం, అడ్రసు: ఎ.మురళీమోహన్, నాగలప్పాలపాడు, ప్రకాశం జిల్లా-523183.

★ టి.సోమసుందరరెడ్డి
చదువు: ఎంబిఎ, వయసు: 23సం.లు, హాబీలు: పాటలు వినడం, అడ్రసు: టి.సోమసుందరరెడ్డి, సన్నాఫ్ గోపాలరెడ్డి, ఊబలంక, తూ.గో.జిల్లా-533237.

★ యస్.కుమార్
చదువు: బియస్సీ, వయసు: 30సం.లు, హాబీలు: పత్రికలు చదవడం, అడ్రసు: యస్.కుమార్, పోస్ట్‌బాక్స్: 90, ఓకా, నాగాలాండ్-797111.

★ ఎ.నవీన్‌కుమార్
చదువు: ఐటిఐ, వయసు: 19సం.లు, హాబీలు: పుస్తక పఠనం, అడ్రసు: ఎ.నవీన్‌కుమార్, ఇంటినెం: 20-181/2, నేతాజీ హైస్కూల్ ప్రక్కన, సంజయ్‌నగర్ పోస్ట్, ఇల్లందు-507126, ఖమ్మం జిల్లా.

★ కె.శ్రీనివాస్‌గుప్తా
చదువు: ఇంటర్, వయసు: 22సం.లు, హాబీలు: క్యారమ్స్, అడ్రసు: కె.శ్రీనివాస్ గుప్తా, పడమటిపల్లి పోస్ట్, దేవరకొండ మండల్, నల్లగొండ జిల్లా.

★ గోనె ధనంజయం
చదువు: బియస్సీ, వయసు: 20సం.లు, హాబీలు: బొమ్మలు గీయడం, అడ్రసు: గోనె ధనంజయం, దుబ్బాక, మెదక్ జిల్లా-502108.

★ కె.గంగాధర్ సింగ్
చదువు: డిగ్రీ, వయసు: 20సం.లు, హాబీలు: పుస్తకాలు చదవడం, అడ్రసు: కె.గంగాధర్‌సింగ్, డోర్‌నెం: 8-10-297, ఫస్ట్‌లేన్, నెహ్రూనగర్, గుంటూరు-522001.

★ కె.బ్రిట్టో
చదువు: ఐటిఐ, వయసు: 19సం.లు, హాబీలు: రాజకీయాలు తెలుసుకోవడం, అడ్రసు: కె.బ్రిట్టో, చింతలచెరువు, గోపవరం పోస్ట్, కైకలూరు మండల్, కృష్ణాజిల్లా-521333.

★ డి.అవినాష్
చదువు: బియస్సీ, వయసు: 20సం.లు, హాబీలు: క్రికెట్ ఆడటం, అడ్రసు: డి.అవినాష్, 314/315, అంబిక సొసైటీ-1, యు.ఎమ్.రోడ్, సూరత్-395017.

★

న్నాయి.

''నాకు పిల్లలు కావాలి. నాకు పిల్లలు పుడతారా?''

ఆ మాటలతో నాలో కసి పెరుగుతోంది.

మంగ పెదాలని కరిచాను. చేతుల్లోకి బలాన్ని కూడదీసుకుని ఆమె భుజాల్ని గుండెల్ని పిండి చేస్తున్నాను.

కానీ...కానీ....

నాలో చలనం కలగడం లేదు.

కిటికీలోంచి వెన్నెల గెస్ట్‌హౌస్ ఆవరణలోని పున్నాగ పూల పరిమళాన్ని తోడు చేసుకుని...వెర్రెక్కిస్తోంది...

విశ్వ ప్రయత్నం చేస్తున్నాను.

మంగ ఒళ్లు హూనం చేస్తున్నాను.

నాలో చలనం కలగడం లేదు.

మంగని నా అనుభవంలోకి తీసుకోలేని నిస్సహాయత...నాకు ఏడుపొస్తోంది.

బాటిల్లో మిగిలిన విస్కీని నీట్‌గా తాగేశాను.

కిటికీలోంచి దూసుకొస్తున్న చల్లగాలిలో, తిరుగుతున్న ఫాన్‌గాలిలో సైతం నాకు చెమటలు పోస్తున్నాయి.

కళ్ల ముందు విందు...

ఆరగించలేని దౌర్భాగ్యం...

నా కళ్లు ఎర్రబడ్డాయి.

నా అసమర్థత మంగకి తెలీకూడదు.

మంచం ఎక్కి నించున్నాను. దాని భుజాలపైన, తొడలపైనా కాళ్లతో కుమ్ముతున్నాను.

అది బాధతో మూలుగుతోంది.

నాకు తల విసురుతోంది.

మందుకి లొంగిపోతూ గాలికి విరుచుకుపడిన చెట్టులా కూలిపోయాను.

★ ★ ★

ఉదయం నేను బయలుదేరడానికి సిద్ధంగా వున్నాను. మంగ వచ్చింది కాఫీ కప్పుతో.

**మళ్లీ గ్లాసు అందించాను. అది తాగుతూనే మంగ కుర్చీలో వెనక్కి వాలిపోయింది. దాన్ని జాగ్రత్తగా తీసుకెళ్లి మంచంపైన పడుకోబెట్టాను. అస్తవ్యస్తంగా పడుకున్న మంగ అందాలను పరీక్షగా చూశాను...పిచ్చిగా వుంది. తపన...వెర్రిగా మంగ మొహంపైకి వంగి ముద్దు పెట్టుకున్నాను. తలలో పెట్టుకున్న మల్లెలని మత్తుగా ఆఘ్రాణించాను.**

కాఫీ తాగుతూ ఓరగా చూశాను.

''రాత్రి నేను తాగకుండా వుండాల్సింది'' అంది.

నేను ఉలిక్కిపడ్డాను.

''అవును. ఒళ్లంతా హూనం చేశారు. తెలివిలో వుంటే ఎంతో ఆనందం మిగిలిపోయేది'' అంది.

నాకు జాలి...బాధ...

అవేమీ కనిపించకుండా నవ్వాను.

''నీ మొగుడు రాలేదా?''

''ఊహు..వాడే చెప్పి వెళ్లిపోయాడు. నాకు పిల్లలు పుడతారా బాబూ?'' అడిగింది.

మళ్లీ నవ్వాను.

''దేవుళ్లకి మొక్కుకో మంగా! నేను మళ్లీ వచ్చే నెలలో వస్తాను. అప్పుడు నిన్ను మంచి డాక్టరు దగ్గరకి తీసుకెళ్తాను. నీకు తప్పకుండా పిల్లలు పుడతారు'' అన్నాను.

మంగ కళ్లల్లో మెరుపుని చూడలేక తల తిప్పుకుని బయటికి నడుస్తుంటే బ్రీఫ్‌కేసు పట్టుకుని వెనకనే వచ్చింది.

ఆటో ఎక్కుతూ దాని చేతిలో వెయ్యి రూపాయలు పెట్టాను.

''డబ్బెందుకు?'' అంది.

''వుంచు!''

''నాకు డబ్బెందుకు బాబుగారూ! మీరు కనికరించారు. అది చాలు. నాకో నలుసు కలిగితే అదే లక్ష నాకు''

నా గుండెని ముల్లుతో పొడిచినట్టయింది.

ఆటో కదిలింది.

వెనక్కి చూశాను.

మంగ కళ్లల్లో అదే మెరుపు.

ఆ కంటి మెరుపు నా గుండెని నిలువునా చీలుస్తోంది.

★